





# తెలుగు
# సరళ భారతి
## ఐదవ తరగతి



## గడి-నుడి పూరించండి.









**ఉపాధ్యాయులకు సూచన:** తెలుగు, మరాఠీ సంస్కృతుల మేళవింపుగా చిత్రించబడిన ఈ పుస్తకము యొక్క ముఖచిత్ర, మలిచిత్రముల గురించి ప్రస్తావనలో పేర్కొనబడినది. దీనిని గురించి మరియు విద్యార్థులకు వివిధ కళలయందుగల అభిరుచి, అభినివేశముల గురించి తరగతిలో చర్చ జరుపవలెను. పిల్లలు తమ అభిప్రాయాలను తెలుగు భాషలో స్వేచ్ఛగా వ్యక్తపరచుటకు తోడ్పడవలెను. ప్రోత్సహించవలెను.

## కింది పదాలను వర్ణమాల క్రమంలో రాయండి.

అరక, ఇచట, ఐదవ, ఊడ, ఇల, ఔనట, ఒర, అందరం, ఓణంపండగ, ఉడత, ఈత, ఉంగరం, ఇగం, ఈల, అందలం, ఔర, ఔదల, ఋణం, ఎండ, ఆట, ఊట, ఆరవ, ఈక

విద్యావిభాగపు మంజూరు క్రమసంఖ్య : ప్రాశిసం/2014-15/637/మంజూరు/D-505/343 తేది: 13/1/2015




2015

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.

ప్రథమ ప్రచురణ : 2015
పునర్ముద్రణ : 2017

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏ భాగమును గాని ఉటంకించుట లేదా పునర్ముద్రించుట చేయరాదు.

**సంపాదక మండలి :**
శ్రీమతి భమిడిపాటి శారద– అధ్యక్షులు
శ్రీమతి టి. సుశీల– సభ్యులు
శ్రీమతి ఎమ్. విద్యా బెనర్జీ– సభ్యులు
శ్రీమతి కె. అనూరాధ– సభ్యులు
శ్రీ. భూమనపల్లి విజయభాస్కర్‌రెడ్డి– సభ్యులు
డా॥ శ్రీమతి తులసీభారత్, సభ్య కార్యదర్శి

**ప్రధాన సంయోజకులు:**
డా॥ శ్రీమతి తులసీభారత్,
విశేషాధికారిణి– తెలుగు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

**ప్రకాశకులు :**
శ్రీ. వివేక్ ఉత్తం గోసావి– నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, ప్రభాదేవి,
ముంబయి–25.

**నిర్మితి :**
శ్రీ. సచ్చితానంద అఫ్లే– ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ. సందీప్ అజ్‌గావ్‌కర్– నిర్మితి అధికారి

**ముఖచిత్రము, చిత్రములు :**
శ్రీ. ప్రమోద్ విజయ్ పాటిల్

**అక్షరకూర్పు :**
క్వింటెక్స్, ముంబయి

**కాగితము :**
70 జి.యస్.ఎమ్ క్రీమ్‌వోవ్

**ముద్రణాదేశము :**

**ముద్రణ :**

## ప్రస్తావన

'బాలల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం–2009' మరియు 'జాతీయ విద్యాప్రణాళిక చట్రం– 2005' దృష్టియందుంచుకొని మహారాష్ట్ర రాష్ట్రంలో 'ప్రాథమిక విద్యాప్రణాళిక–2012' తయారు చేయబడినది. ఈ ప్రభుత్వామోదిత విద్యా ప్రణాళిక ప్రకారం ఇంగ్లీషు మాధ్యమములో సంయుక్త భాషగా హిందీతోబాటు ఐచ్ఛికంగా (50 మార్కులకు) తెలుగు నభ్యసింపగోరు విద్యార్థుల కొరకు సంయుక్తభాష పాఠ్యప్రణాళిక రూపొందింపబడినది. ఈ పాఠ్యప్రణాళిక ఆధారంగా రూపొందించిన ఈ **5వ తరగతి 'సరళభారతి'** పాఠ్యపుస్తకమును మీకందించుచున్నందులకు మిక్కిలి ఆనందించుచున్నాము.

ఇంగ్లీషు మాధ్యమము ద్వారా విద్యనభ్యసించు విద్యార్థులు తమ మాతృభాషను అవగాహన చేసికొనుట, చక్కగా మాట్లాడుట, చదువుట, రాయుట వంటి ప్రాథమిక భాషానైపుణ్యాలను పొంది నిత్యజీవితంలో తమ మాతృభాషను ఉపయోగించుకొనుటకు అనువుగా ఈ పాఠ్యపుస్తకము తయారు చేయబడినది.

తెలుగు, మరాఠీ భాషీయుల ఆచార–వ్యవహారములు, సంస్కృతి–సంప్రదాయములు, ఆట–పాటలు మొదలగు వాటిలో అనేక సామ్యములున్నవి. ఈ పుస్తకము మహారాష్ట్రములో తెలుగు భాషను అభ్యసించు విద్యార్థుల కొరకు తయారు చేయబడినది. కావున ఈ రెండు సంస్కృతుల మేళవింపుగా పాఠశాల వార్షికోత్సవంలో విద్యార్థులు 'లెఝిమ్, ఝాంజ్, ఢోల్ వాద్యములను, కూచిపూడి నాట్యమును ప్రదర్శించుచున్నట్లు పాఠ్యపుస్తకపు ముఖచిత్ర, మలిచిత్రములు చిత్రించబడినవి అందరికీ ఆహ్లాదాన్ని కలిగించే ఈ కళలను గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి వారు నేర్చుకొనునట్లు ప్రోత్సహించవచ్చును.

ఈ పాఠ్యపుస్తకం దోషరహితంగా, ప్రామాణికంగా ఉండుట కొరకు మహారాష్ట్రలోని అన్ని ప్రాంతాల తెలుగు ఉపాధ్యాయులు, విద్యా నిపుణులు, విషయ నిపుణులచేత సమీక్షింపబడినది. వారి సూచనలు, అభిప్రాయాలను పరిశీలించి తగిన సవరణలుగావించి తెలుగు భాషా సమితి ఈ పాఠ్యపుస్తకానికి తుది స్వరూపమునిచ్చినది. పాఠ్యపుస్తక సంస్థ తెలుగు భాషా సమితి మరియు చిత్రకారుల కృషి ఫలితంగా ఈ పుస్తకం రూపొందినది. వీరందరికి మరియు సమీక్షకులకు సంస్థ తరఫున మనఃపూర్వక కృతజ్ఞతలు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ పుస్తకమును ఆదరిస్తారని ఆశిస్తున్నాము.

(చం. బోర్‌కర్)
సంచాలకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–4

స్థలం : పుణె
తేది : 16–09–2014

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ** నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

CMYK black

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే



CMYK E

# ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | పాఠం | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | భావి పౌరులం | 1 |
| 2. | పండుగలు (సంభాషణ) | 2 |
| 3. | వారముల పాట | 3 |
| 4. | అచ్చులు | 4–5 |
| 5. | అంకెల పాట | 6 |
| 6. | హల్లులు | 7–8 |
| 7. | వర్ణమాల | 9 |
| 8. | తెలుసుకొనవె ! బాలా !<br>– శ్రీ అలపర్తి వేంకటసుబ్బారావు | 10 |
| 9. | పద తోరణం | 11–12 |
| 10. | గుణింతం | 13–17, 19–21 |
| 11. | కాలాలు | 18 |
| 12. | రామాయణం | 22–23 |
| 13. | ద్విత్వాక్షరాలు | 24–28, 31–34 |
| 14. | తొందరపాటు తగదు<br>– శ్రీ ఆళ్ళ రాఘవయ్య | 29–30 |
| 15. | సంయుక్తాక్షరాలు | 35–36 |
| 16. | నీరు– మీరు (సంభాషణ) | 37 |
| 17. | రుచుల గేయం | 38–39 |
| 18. | నేనెవరు ? | 40 |
| 19. | ఐకమత్యమే మహాబలం | 41 |
| 20. | సుమతీ ! – బద్దెన | 42 |




# 1. భావి పౌరులం




భారతదేశపు భావిపౌరులం
భవితవ్యానికి భాగస్వాములం
బాధ్యతనెరిగి బ్రతికే వాళ్ళం
భావితరానికి పునాదిరాళ్ళం.

కార్మిక కర్షక శ్రామిక జీవులు
మన దేశానికి వెన్నుపూసలు
వారి రక్షణే దేశ రక్షణ
వారి పరిశ్రమే మన జీవనము.



సోమరి తనమునకు సమాధికట్టి
సహకారముతో సాధన చేసి
స్వాతంత్ర్యాన్ని నిలబెడతాం
సమ సమాజం స్థాపిస్తాం.



ఉ.సూ: విద్యార్థులతో గేయాన్ని స్పష్టమైన ఉచ్చారణతో, స్వరంలో హెచ్చుతగ్గులు పాటిస్తూ అర్థవంతంగా పాడించండి.

# ౨. పండుగలు (సంభాషణ)



కింది చిత్రాలను గమనించండి.
ఆయా పండుగలను గురించి సంభాషించండి.








CMYK black

# 3. వారముల పాట





అమ్మాయి పుట్టింది ఆదివారము
సోద్యాలు చూపింది సోమవారము
మాటలెన్నో పలికింది మంగళవారము
బుద్ధులెన్నో నేర్చింది బుధవారము
గురువులను కొలిచింది గురువారము
చదువులను చదివింది శుక్రవారము
ఆటలెన్నో ఆడింది శనివారము









**మౌఖిక ప్రశ్నలు :**

1. అమ్మాయి ఏ వారం పుట్టింది ?
2. ఏ వారం మాటలాడింది ?
3. బుధవారం నాడు ఏమి చేసింది ?
4. గురువులను ఏ వారం కొలిచింది ?
5. శనివారం నాడు ఏమి చేసింది ?
6. చదువులు ఏ వారం చదివింది ?




CMYK 3

# 4. అచ్చులు




అరటి



ఆవు



ఇల్లు



ఈగ



ఉడుత



ఊయల



ఋషి




ౠ

అ అరటి

ఆ ఆవు

ఇ ఇల్లు

## చుక్కలు కలపండి – అక్షరాలు చదవండి


అ ఆ ఇ ఈ

ఉ ఊ ఋ ౠ

CMYK black



ఎలుక



ఏనుగు



ఐదు




ఒంటె



ఓడ



ఔషధం



అంగడి

అః

అః

## చుక్కలు కలపండి – అక్షరాలు చదవండి

ఎ ఏ ఐ ఒ

ఓ ఔ అం అః




CMYK
5

CMYK black

# 5. అంకెల పాట

| | |
|---|---|
| ౧ ఒకటి | ౨ రెండు |
| ౩ మూడు | ౪ నాలుగు |
| ౫ ఐదు | ౬ ఆరు |
| ౭ ఏడు | ౮ ఎనిమిది |
| ౯ తొమ్మిది | ౦ సున్న |

ఒక్కటి ఓ చెలియా
రెండూ రోకళ్ళూ
మూడు ముచ్చెలుకా
నాలుగు నందన్నా
అయిదుం బేడల్లు
ఆరుం జవ్వాది
ఏడూ యెలమంద
ఎనిమిది మనమంద
తొమ్మిది తోబుట్టు
పది పట్టెడు



కింది అంకెలను అక్షరాలలో రాసి వాటి తెలుగు అంకెలను గడులలో రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2 | ..................... | ☐ | 10 | ..................... | ☐ |
| 6 | ..................... | ☐ | 1 | ..................... | ☐ |
| 5 | ..................... | ☐ | 9 | ..................... | ☐ |
| 3 | ..................... | ☐ | 7 | ..................... | ☐ |
| 8 | ..................... | ☐ | 4 | ..................... | ☐ |




CMYK 6

# ౬. హల్లులు




కలం



ఖరం




గంట



ఘనం

ఙ

ఙ




చరఖా



ఛగల



జడ



ఝషం

ఞ


ఞ




టపా



కంఠం



డబ్బా



ఢమరు




బాణం



తల



కథ




గద



ధనం



నగ


పడగ


ఫలం



బడి


భవనం



మర


యజ్ఞం


రథం



లత


వల


శంఖం


వేషం


సగం


హయం


తాళం


నక్షత్రం


ఱంపం

# 7. వర్ణమాల

## అచ్చులు

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః

## హల్లులు



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| క | | ఖ | గ | | ఘ | ఙ |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ |
| ట | | ఠ | డ | | ఢ | ణ |
| త | | థ | ద | | ధ | న |
| ప | | ఫ | బ | | భ | మ |
| య | | ర | ఱ | | ల | వ |
| శ | | ష | స | | హ | ళ |
| క్ష | | | | | | |



ఉపాధ్యాయులకు సూచన: 'ౠ' ప్రస్తుత వ్యవహారంలో లేదు. 'ౘ, ౙ' ల ఉచ్చారణ వాడుకలో కలదు కానీ వ్రాతలో పాటించడం లేదు. 'క్ష' సంయుక్తాక్షరంగా వ్యవహారం.

**ఖాళీలను పూరించండి.**

1. _____ ల (ఆ/అ)
2. _____ క (ఇ/ఈ)
3. _____ డ (ఉ/ఊ)
4. _____ డవ (క్ష/క)
5. ప _____ క (ల/ళ)
6. హం _____ (స/న)

**అక్షరాలను వరుసలో పూరించండి.**

1. అ ____ ____ ఈ
2. ____ ఊ ____ ౠ
3. ఎ ____ ____ ఒ ____ ____ అం
4. క ____ ____ ఘ ____
5. ట ____ డ ____ ____
6. య ____ ____ వ శ ____ స ____

# 8. తెలుసుకోనవె ! బాలా !



తెలుసుకోనవె ! బాలా !
ఇవి తెలుసుకోనవె ! బాలా !



ముగ్గు తెలుపు రంగూ !
మసి బొగ్గు నలుపు రంగూ !





మబ్బు నీలి రంగూ !
చేమంతి పసుపు రంగూ !





తిలక మెరుపు రంగూ !
రామ చిలుక ఆకుపచ్చా !


వంగ పువ్వు ఊదా !
ఇల రంగు లివే ఏడూ !




తెలుసుకోనవె ! బాలా !
ఇక తెలుసుకోనవె ! బాలా !

**మౌఖిక ప్రశ్నలు :**

1. తెలుపు రంగులో ఉండే కొన్ని పూల పేర్లు చెప్పండి ?
2. రామచిలుక ఏ రంగులో ఉంటుంది ?
3. ఇంద్ర ధనుస్సులో ఉండే ఏడు రంగుల పేర్లను చెప్పండి.
4. వంగ పువ్వు ఏ రంగులో ఉంటుంది ?
5. నీకు ఏ రంగు అంటే ఇష్టం ?
6. ఆకుపచ్చ రంగులో ఉండే కొన్ని కూరగాయల పేర్లు చెప్పండి ?




# 9. పద తోరణం




అర అరక ఆట ఆమడ ఇల ఇచట ఈగ ఈత ఉష

ఉడత ఊట ఊడ ఎకరం ఎద ఎడమ ఏతం ఏకం

ఐదవ ఒక ఓడ ఓణం ఔషధం అంబ అంచ అందం

కలం కడవ ఖరం ఖగం గద గడప ఘటం ఘనం

చదర చంచ ఛగల జడ జత జగడం ఝషం టకటక

కంఠం మఠం డంబం ఢంక ఢమఢమ కణం


రణం తల తరక రథం కథ దశ దండం ధర ధనం

నగ నడక పనస పలక ఫలం ఫణం బరమ బలపం


భవనం భయం మర మడమ యతనం యశం

రయం రభస లవంగం లంక వడ వరద శకటం శరం

షండం సరం సగం హంస హలం కళ దళం క్షమ క్షణం




## చిత్రాలను చూచి పదాలు రాయండి.

______ ______ ______

## పదాలను పూరించండి

| | | | |
|---|---|---|---|
|  | ఉ — త |  | భ — న |
|  | — గం |  | — స |

## అక్షరాలు సవరించి పదాన్ని రాయండి.

1. వడక ______ 2. టంగ ______ 3. లయఊ ______

3. గపడ ______ 5. కలట ______ 3. డమమ ______

**మీ పేరు చూసి రాయండి.**

ఉదా: రమ ..............................


# 10 గుణింతం

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| అ | ˇ | తలకట్టు | క్ | + | అ | = | క |
| ఆ | ా | దీర్ఘము | క్ | + | ఆ | = | కా |
| ఇ | ి | గుడి | క్ | + | ఇ | = | కి |
| ఈ | ీ | గుడి దీర్ఘము | క్ | + | ఈ | = | కీ |
| ఉ | ు | కొమ్ము | క్ | + | ఉ | = | కు |
| ఊ | ూ | కొమ్ము దీర్ఘము | క్ | + | ఊ | = | కూ |
| ఋ | ృ | సుడి | క్ | + | ఋ | = | కృ |
| ౠ | ౄ | సుడి దీర్ఘము | క్ | + | ౠ | = | కౄ |
| ఎ | ె | ఎత్వము | క్ | + | ఎ | = | కె |
| ఏ | ే | ఏత్వము | క్ | + | ఏ | = | కే |
| ఐ | ై | ఐత్వము | క్ | + | ఐ | = | కై |
| ఒ | ొ | ఒత్వము | క్ | + | ఒ | = | కొ |
| ఓ | ో | ఓత్వము | క్ | + | ఓ | = | కో |
| ఔ | ౌ | ఔత్వము | క్ | + | ఔ | = | కౌ |



ఉపాధ్యాయులకు సూచన: గుణింత అక్షరాలు ఎలా ఏర్పడ్డాయో గమనించునట్లు చూడండి

✓




గడప

| | |
|---|---|
| అల | పనస |
| వల | పలక |
| కల | కడవ |

కమల నడక హంస నడక

ా




తామర

| | |
|---|---|
| మాట | జాతర |
| పాట | కాకర |
| బాట | వానరం |

మా పాప బంగారు పాప

ి



చిలక

| | |
|---|---|
| గిరి | పిలక |
| సిరి | కిటికి |
| శిల | మిడత |

ఆ గిలక పాప గిలక

ీ



వీణ

| | |
|---|---|
| సీత | దీపం |
| పీట | మీగడ |
| బీర | శివాజీ |

జీజాబాయి వీరమాత

CMYK black



## I. ప్రాస పదాలను జతచేయండి.

| | |
|---|---|
| కల | మాత |
| మాట | వల |
| జాతర | బాట |
| తాత | పాతర |

## II. మొదటి అక్షరానికి 'దీర్ఘం' పెట్టి చెప్పండి-రాయండి.

పదం : పాదం     వరం : ________

కలం : ________     జమ : ________

## III. 'క' అక్షరంతో మొదలగు పదాలు, 'క' చివరి అక్షరంగా కల పదాలు ఐదింటిని రాయండి.

కమల : పలక

1. ________ ________
2. ________ ________
3. ________ ________
4. ________ ________
5. ________ ________

## IV. కుండలీకరణాలలోని అక్షరాలనుపయోగించి ' ి, ీ ' లతో వచ్చే పేర్లు రాయండి. (లీ,గి,గీ,రీ,కి)

**ఉదా:** విమల    సీత    జాన——    ——త

—రిజ    . ——ల    కి —— టి    ——రీశం

## IV. రెండు పదాలను కలిపి కొత్త పదాలు రాయండి.

పాప + జడ = [ ]

వీర + మాత = [ ]

బీర + తీగ = [ ]

## V. పొడుపు కథలు విప్పండి-చెప్పండి.

**ఉదా:** మా తాత డబ్బును లెక్కపెట్టలేం.
మా అవ్వ చీర మడతపెట్టలేం.

**జవాబు :** నక్షత్రాలు, ఆకాశం.

1. కిటకిట తలుపులు
కిటారు తలుపులు
ఎప్పుడు తెరచిన
చప్పుడు కావు.

**జవాబు :** ..............................

2. పై నొక పలక
కిందొక పలక
పలకల నడుమ
మెలికల పాము.

**జవాబు :** ..............................






CMYK 15

CMYK black

## ు



గుడి

| | |
|---|---|
| ముడి | కురులు |
| పులి | గురువు |
| గుహ | పురుగు |

**గురువుల మాట వినుము**

## ూ




కూజా

| | |
|---|---|
| సూది | కూతురు |
| పూలు | శూలము |
| మూట | తూరుపు |

**రాముడు దశరథుని కుమారుడు**

---

## ృ



వృక్షము

| | |
|---|---|
| కృతి | గృహం |
| శృతి | నృపుడు |
| కృప | తృణం |

**మాతృ భాష మృదుమధురము**

## ె



గెల

| | |
|---|---|
| వెల | చెరకు |
| మెడ | తెలుగు |
| చెవి | వెలుగు |


**ఆ గెల వెల ఎంత ?**




CMYK 16

CMYK black

- బొమ్మతో పదాన్ని జత చేసి కొత్త పదాన్ని రాయండి.

 + గుహ = ______

 + పూవు = ______

 + నీరు = ______

- కింది పదాలను పట్టికలో వేరు చేసి రాయండి.

(నురుగు, గూడు, చురుకు, దూడ, మూడు, తుపాకి, రూపాయి, పులుపు, జూలు, నుడి)

| ు | ూ |
| --- | --- |
| ఉదా: నురుగు | ఉదా: గూడు |

- కింది అక్షరాలను జతపరచి పదం రాయండి




కృ → తం, షి, తి, ష్ణ, ప

కృతం ______

______ ______

______ ______


- బొమ్మలను చూసి పదాలు రాయండి.



CMYK 17


# 11. కాలాలు



మెండుగ ఎండలు మండేకాలం

చెరువులు దొరువులు ఎండేకాలం

ఏ కాలం ?          ఎండాకాలం.



జోరున వానలు కురిసే కాలం

వానలు వరదలు వచ్చే కాలం

ఏ కాలం ?          వానాకాలం.




గలగల ఆకులు రాలేకాలం

గజగజ చలి వణికించేకాలం

ఏ కాలం ?          చలికాలం.

## ే




తేలు

గేదె
నేరేడు
పేరు
తేయాకు
వేప
జేజేలు

**భారతమాతకు జేజేలు.**

## ై




రైలు

రైతు
దైవము
మైలు
తైలము
పైరు
పైకము

**ఈ రైలు మా ఊరి రైలు.**

## ొ




కొంగ

కొన
కొడుకు
తొన
పొలము
దొర
పొదుపు

**కొంగ ఎగిరింది.**

## ో



టోపి

కోతి
తోడేలు
కోడి
కోకిల
గోరు
మోకాలు

**కోడి కూసింది.**

## 1. అక్షరాలను సరిచేసి చదవండి–రాయండి.

ఉదా: మెకు : **మేకు** 3. కెళి : _______

1. తెలు : _______ 4. జెబు : _______

2. దెవి : _______ 5. పెరు : _______

## 2. చదవండి–రాయండి.

నా పేరు శైలజ. మా ఊరు మైలారం.
నేను సైకిలుపై బజారుకి బయలుదేరాను.
పైరు బాగా పెరిగింది. రైలు వేగంగా పోతుంది.

## 3. 'ొ, ో' లతో ఖాళీలను పూరించండి. పదాలను చదవండి.

| ొ | ో | ొ | ో |
|---|---|---|---|
| కొడుకు | కోడలు | నొసలు | నోటు |
| గొలుసు | ___రు | పొగ | ___రు |
| ___డిమ | తోట | ___దలు | మోకాలు |
| దొండ | ___మ | రొద | ___లు |

## 4. చిత్రాలను చూచి పదాలు రాయండి.




_______



_______

_______



_______






_______



_______

## ా



నౌక


గౌను పౌరుడు

చౌక సౌధము

శౌరి నౌకరు

**నేటి బాలలే రేపటి పౌరులు.**

## ం



నంది

గంట కంచం

దండ మంచం

నంది పంజరం

**గాంధీ తాత మన జాతిపిత.**

- **అక్షరాలు సరిచేసి పదాలు చెప్పండి, రాయండి.**

1. త గౌ మి : ________
2. చం మం : ________
3. డు తౌ : ________
4. డ దం : ________

**ప్రాసపదాలను చదవండి మరికొన్ని రాయండి**

1. బిలబిల
2. కిలకిల
3. వల___
4. మల___
5. మిలమిల
6. ________
7. ________
8. ________

### 'క' గుణింతంతో వచ్చేపదాలు చెప్పండి.

జ్ఞానేంద్రియాల్లో ముఖ్యమైనది [ ] [ ]

అలకు మరో పేరు [ ] [ర] [ ]

కావ్.... కావ్..... మని అరిచే పక్షి [ ] [ ]

కెవ్వున అరిచే అరుపు [ ] [ ]

రాజులు తలపై ధరించేది [ ] [ ] [ ]

భరతుని తల్లి [ ] [ ] [ ]

చిన్న పురుగు [ ] [ట] [ ]

పొడుగు కాళ్ళ తెల్లని పక్షి [ ] [ ]

దొంగలను చూచి భౌ భౌ మనేది [ ] [ ]

పొద్దున మనల్ని నిద్ర లేపుతుంది [ ] [ ]

నీళ్ళు నింపే మట్టి పాత్ర [ ] [ ]

ధృతరాష్ట్రుని నూర్గురు కుమారులు [ ] [ ] [ ] [ ]

మురళీధరునికి మరో పేరు [ ] [ ] [ ]

చలికి కప్పుకునేది [ ] [ ] [ళి]

అడవిలోని జంతువులు [ ] [ ] [మృ] [ ] [ ]

క పక్కన విసర్గ పెడితే..... [ ]

# 12. రామాయణము



అనగనగా ఒక రాజు. ఆ రాజు పేరు దశరథుడు. ఆయనకు నలుగురు కుమారులు. వారిలో మొదటి కుమారుడు రాముడు. అతడు గాధేయుని కోరికపై అడవికి పోయి మునుల యాగములను కాపాడెను. తరువాత మిథిలా నగరమునకు వెడలి, శివుని ధనువు విరిచి సీతను వివాహమాడెను.

కైకేయి రాముని అడవికి పంపమని దశరథుని కోరెను. ఆమె కోరిక మేరకు రాముడు అడవికి పోయెను. అతనితో సీత మరియు అతని సోదరుడు కూడా అడవికి వెడలిరి.

రాముడు లేని సమయమున రావణుడు తాపస వేషమున సీతను అపహరించెను. రావణుడు లంకకు అధిపతి. రాముడు మరియు అతని సోదరుడు సీత కొరకు వెదకిరి. కాని ఆమె జాడ తెలియలేదు. ఆ సమయమున జటాయువు, ''రావణుడు సీతను అపహరించుకొని వెడలెను'' అని వారికి తెలిపెను. రామునికి వానరులతో చెలిమి కుదిరెను. వెదకి వెదకి హనుమంతుడు లంకలో సీతను చూచెను. రామునికి తెలిపెను. రాముడు వానరుల సహాయంతో లంకకు వెడలి రావణునితో పోరు సలిపెను. రావణుని చంపెను. సీతతోను తన సోదరునితోను కలిసి రాముడు తన నగరము చేరెను. చాలా కాలము వైభవముతో జనులను పాలించెను.


## అభ్యాసం :

### I. పాఠంలోని 'ఇ' కారాంత, 'ఉ' కారాంత పదాలను ఏరి రాయండి.

| 'ఇ' కారాంత పదాలు, | 'ఉ' కారాంత పదాలు |
|---|---|
| మొదటి, | రాజు |
| .................. | .................. |
| .................. | .................. |
| .................. | .................. |

### II. ఆలోచించండి చెప్పండి.

1. రాముడు ఎవరి కుమారుడు ?
2. రాముడు సీతనెట్లు వివాహమాడెను ?
3. రావణుడు ఏమి చేసెను ?
4. జటాయువు రామునికి ఏమి తెలిపెను ?
5. రామునికి ఎవరితో మైత్రి కుదిరెను ?
6. హనుమంతుడు రామునికెట్లు సహాయపడెను ?



### III. కింది కథలను చదవండి. తరగతిలో సొంత మాటలలో చెప్పండి.

1. బాలల బొమ్మల భారత కథలు. 2. బుద్ధుని బొమ్మల జాతక కథలు.

**వ్యాకరణం.**

'రా, పో, ఒడ, గంట, చదువు'

ఉపా : నల్లబల్ల మీద రాసిన పదాలను చదవండి.

విద్యార్థి : రా, పో, ఒడ, గంట, చదువు.

ఉపా : ఏమి గమనించారు ?

విద్యార్థి : కొన్నింటిలో ఒకే అక్షరం, కొన్నింటిలో ఎక్కువ అక్షరాలు ఉన్నాయి. కానీ అర్థం అవుతున్నాయి.

ఉపా : అవును. అంటే

అర్థవంతమైన అక్షరము లేదా అక్షర సముదాయమును 'పదము' అంటాము. అలాగే అర్థవంతమైన పదము లేదా పదముల సముదాయమును వాక్యము అంటాము.

ఉదా : రాముడు దశరథుని కుమారుడు

# 13. ద్విత్వాక్షరాలు

క – ్క



ముక్కు

| | |
|---|---|
| అక్క | తక్కెడ |
| రెక్క | బొక్కెన |
| తొక్క | చక్కెర |

నక్క ఊళ వేయును.

గ – ్గ




ముగ్గు


| | |
|---|---|
| బొగ్గు | గుగ్గిళ్ళు |
| మొగ్గ | మగ్గము |
| దగ్గు | దగ్గర |

అక్క ముగ్గులు వేసింది.

## కింది చిత్రాలలోని అక్షరాలతో పదాలు రాయండి.




______
______
______
______
______





______
______
______
______
______


- మీకు తెలిసిన మరికొన్ని అర్థవంతమైన పదాలను రాయండి.
  ఉదా: పాప, ________ , ________ , ________
- కింది నీతి వాక్యాలను చదవండి.
  చూచి గుండ్రంగా రాయండి.
  1. తల్లిదండ్రులను పూజించుము.
  2. చేసిన మేలు మరువకుము.
  3. గురువులను గౌరవించుము.
  4. దురాశ దుఃఖమునకు చేటు.



## చ – చ      జ – జ



నిచ్చెన



గజ్జెలు

| | | | |
|---|---|---|---|
| గిచ్చు | అచ్చులు | బజ్జీ | సజ్జలు |
| చిచ్చు | కుచ్చులు | గుజ్జు | మజ్జిగ |
| మచ్చ | పచ్చడి | బొజ్జ | బెజ్జము |


**తెలుగు భాషకు అచ్చులు పదహారు.**

**బుజ్జి జడ కుచ్చులు వేసుకుంది.**

### చిత్రాలను చూసి పదాలు రాయండి.



సజ్జ చేను



______



బొ – – క్క



______

**వచనాలు :**

1. రాము బంతిని విసిరెను.
2. అమల ముగ్గు వేసింది.
3. రాము బంతులు విసిరాడు.
4. అమలు ముగ్గులు వేసింది.

ఉపా : వనజా! నల్ల బల్లపై రాసిన మొదటి రెండు వాక్యాలు చదువు.

వనజ : (1) రాము బంతిని విసిరెను. (2) అమల ముగ్గు వేసింది.

ఉపా : ఏమని అర్థం చేసుకున్నారు ?

వనజ : పై వాక్యాలలో బంతి, ముగ్గు అను పదాలు ఒకే సంఖ్యను బోధించుచున్నవి.

ఉపా : అవును బంతి ---- అంటే'ఒక బంతి' ముగ్గు --- అంటే 'ఒక ముగ్గు'
పై వాక్యాలలో బంతి, ముగ్గు అను పదాలు ఒక వస్తువును సూచించుచున్నాయి. కావున ఒక వస్తువును సూచించు పదాలను 'ఏకవచనము' అందురు.

ఉపా : కరుణా! నువ్వు నల్లబల్లపై రాసిన 3, 4 వాక్యాలు చదువు.


వనజ : (1) రాము బంతులు విసిరాడు. (2) అమల ముగ్గులు వేసింది.

ఉపా : ఏమని అర్థం చేసుకున్నారు ?

వనజ : పైన వాక్యాలలోని 'బంతులు, ముగ్గులు' అను పదాలు ఒకటికన్నా ఎక్కువ వస్తువులను సూచించుచున్నాయి.

ఉపా : ఇలా ఒకటి కన్నా ఎక్కువ వస్తువులను సూచించు పదాలను 'బహువచనము' అంటారు.

## ట – ్ట




పిట్ట

చెట్టు రొట్టెలు
పెట్టె చుట్టము
పుట్ట కట్టెలు
అట్ట తట్టలు

**మా ఇంటికి చుట్టాలు వచ్చారు.**

## డ – ్డ



లడ్డు

బిడ్డ గడ్డము
గడ్డి అడ్డము
దుడ్డు ఖడ్గీలు
తెడ్డు వడ్డన

**లడ్డూలు అట్ట పెట్టెలో పెట్టారు.**

- ఇచ్చిన అక్షరాలతో పదాలను పూరించండి.

(ట్ట, ట్టె, ట్టా, డ్డా, డ్డు, డ్డి)


(1) ప ____ లు (2) క ____ లు (3) త ____ లు
(4) ల ____ లు (5) జి ____ (6) గ ____

- కింది పట్టికను పూరించండి.


| ఏకవచనము | బహువచనము |
|---|---|
| ముగ్గము | ముగ్గములు |
| | తొక్కలు |
| బజ్జీ | |
| | గజ్జెలు |
| రొట్టె | |
| | పాటలు |



## త – ౖ ద – ౘ



కత్తెర



అద్దము

| | | | |
|---|---|---|---|
| ఎత్తు | విత్తులు | ఎద్దు | ఇద్దరు |
| కొత్త | గిత్తలు | మిద్దె | మద్దెల |
| నత్త | బెత్తము | గద్ద | దుద్దులు |

**చిత్తుకాగితాలు చెత్తబుట్టలో వేయండి.**

**పెద్దల సుద్దులు చద్దిమూటలు.**


- ఖాళీలను **త్తు, ద్ద, ద్దె, త్తు** లతో పూరించండి.

(1) బె ____ ము (2) మ ____ ల (3) వి ____ లు (4) అ ____ ము


(5) గి ____ లు (6) ఇ ____ రు (7) చి ____ (8) దు ____ లు

**వాచకములు :**

ఉపా : డేవిడ్! నల్లబల్లపై రాసిన మొదటి వరుసలోని పదాలను చదువు.
డేవిడ్ : అన్న, రాజు, సలీమ్, బాలుడు.
ఉపా : మీరేమి గమనించారో చెప్పండి.
డేవిడ్ : ఇవన్నీ పురుషులను తెలియచేస్తున్నాయి.
ఉపా : అవును. వాటిని మహద్వాచకములు అని అంటారు. ఇప్పుడు రెండవ వరుసలోని పదాలను చదువు.
డేవిడ్ : గిరిజ, పిన్ని, ఆమె, బాలిక.
ఉపా : మీరేమి గమనించారో చెప్పండి.
డేవిడ్ : ఇవన్నీ స్త్రీలను తెలియచేస్తున్నాయి.
ఉపా : అవును, ఇవి స్త్రీ వాచక పదాలు. స్త్రీ వాచక పదాలను సూచించు వీటిని 'మహతీ వాచకములు' అని అంటారు. వాణీ! ఇప్పుడు మూడవ వరుసలోని పదాలను చదువు.
డేవిడ్ : పిట్ట, చెట్టు, కుర్చీ, బల్ల.
ఉదా : ఇవి పశుపక్ష్యాదులు, జడములను (కదలనివి) తెలియచేస్తున్నాయి. ఇటువంటి వాటిని 'అమహద్వాచకములు' అని అంటారు.



## న – ్న




కన్ను

| | |
|---|---|
| అన్న | అన్నము |
| గిన్నె | వెన్నెల |
| పిన్ని | సన్నాయి |
| వెన్న | కన్నము |

**అన్ని దానాలలో అన్నదానం మిన్న.**

## ప – ్ప



చిప్ప

| | |
|---|---|
| పప్పు | చెప్పులు |
| దుప్పి | దుప్పటి |
| తప్పు | కప్పులు |
| కొప్పు | నిప్పులు |

**ఆడిన మాట తప్పవద్దు.**

- గడినుడిలో దాగిన పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| క | య | ప | మ | లు |
| వ | న్ను | త | ప్పు | జ |
| ను | ల | చె | వ | టె |
| క | న్న | ము | క | ప్ప |
| అ | క్ష | ము | పు | దు |

ఉదా : కన్ను

______

______

______

______

______



- కింది పదాలను చదివి సరియైన గడిలో రాయండి.

(నాన్న, చిలుక, పెట్టె, సీత, ఆమె, బాలిక, అబ్బాయి, పిట్ట, పిచ్చుక, అమ్మాయి, గోపాలుడు, వాడు)

| మహద్వాచకము | మహతీవాచకము | అమహద్వాచకము |
|---|---|---|
| నాన్న | సీత | చిలుక |

CMYK black

# 14. తొందరపాటు తగదు



షికారుగా ఒక చిట్టెలుకా
పొలాల గట్టున పోతుంటే
నింగి ఎగిరే కాకమ్మా
నేలవాలీ నోటను బట్టీ
ఇట్టేపైకి ఎగిరింది.






చిగురు మామిడీ కొమ్మలలో
కోకిల కుహూ అని అంటుంటే
పోటీ చేయగ తలచింది
తానూ ''కావ్'' అని పాడింది
నోటిలోని ఎలుక జారింది
కలుగులోకి చరచర దూరింది.







CMYK 29

**వినండి – చెప్పండి.**


1. చిట్టెలుక షికారుకి ఎక్కడికి వెళ్ళింది?
2. నీ వెప్పుడైనా షికారు కెళ్ళావా?
3. ఎవరితో వెళ్ళావు?
4. ఎక్కడికి వెళ్ళావు?




- నింగి అంటే ఆకాశం. నింగిలో ఎగిరే పక్షుల పేర్లు చెప్పండి.
- కొమ్మల్లో కూసే పక్షి ఏది?
- ఎలుక ఎక్కడ ఉంటుంది?
- దూరదర్శినిలో నీవు చూసిన కార్టూన్ కథలను చెప్పు.
- పక్షుల అరుపుల్ని రాయండి.

కోకిల ...................... కాకి .............................. కోడిపుంజు ........................

**కింది చిత్రాలను చూసి కథను చెప్పండి. పేరును రాయండి.**



## బ – బ్బ



మబ్బు

| | |
|---|---|
| దెబ్బ | సుబ్బులు |
| సబ్బు | అబ్బాయి |
| డబ్బా | కొబ్బరి |
| దిబ్బ | రబ్బరు |

**అబ్బాయి బెబ్బులి చూశాడు.**

## మ – మ్మ



కొమ్ములు

| | |
|---|---|
| అమ్మ | అమ్మాయి |
| నిమ్మ | తమ్ముడు |
| సొమ్ము | అమ్మమ్మ |
| బొమ్మ | తుమ్మెద |

**అమ్మమ్మ బొమ్మలు కొన్నది.**

## గడినుడిలోని పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| | రు | |
| స | బ్బు | జ |
| | మ | |


_______________

_______________

_______________

_______________

_______________






_______________

_______________

_______________

_______________

_______________

**విరామ చిహ్నాలు :**

1. వనజ పాట పాడింది.
2. రాము ఆట ఆడాడు.
3. వనజ పాట పాడి, ఇంటికి వెళ్ళింది.

ఉపా : వాక్యాలను చదవండి. ఏమి గమనించారో చెప్పండి.

విద్యా : వనజ పాట పాడింది. రాము ఆట ఆడాడు.

పై వాక్యాలు పూర్తి అర్థమును తెలియజేస్తున్నాయి. వాటి చివర బిందువు వుంది.

ఉపా : వాక్యము పూర్తి అయింది కావున వాక్యము చివర '.' పెట్టబడింది. దీనిని 'వాక్యాంత బిందువు' అంటారు. ఇప్పుడు కింది వాక్యము చదివి ఏమి గమనించారో చెప్పండి.


విద్యా : వనజపాట పాడి, ఇంటికి వెళ్ళింది.

వనజ పాటపాడి తరువాత కొంచెం ఆగి మిగిలింది చదివాము.

ఉపా : ఆగి చదవ వలసిన చోట పెట్టే గుర్తు ',' దీనినే స్వల్ప విరామం అంటారు.

CMYK black

## య – ౖ



చెయ్యి

| | |
|---|---|
| పొయ్యి | తాతయ్య |
| అయ్య | అత్తయ్య |
| నుయ్యి | బియ్యము |
| గొయ్యి | నెయ్యము |

**కయ్యము కన్న నెయ్యము మిన్న.**

## ర – ్ర




తొర్ర

| | |
|---|---|
| మర్రి | కర్రలు |
| గుర్రము | బుర్రలు |
| కర్రి | గొర్రెలు |
| వెర్రి | కర్రలు |

**చెట్టు తొర్రలో బుర్రు పిట్ట.**

- **గీతగీసిన అక్షరాలు సరి చేసి రాద్దాం.**

| | | |
|---|---|---|
| కొయ | – | కొయ్య |
| గొరె | – | గొ___ |
| నెయి | – | నె___ |
| బురు పిట్ట | – | బు___పిట్ట |
| తురు మంది | – | తు___మంది |




ఉ.సూ: ఇటువంటి నినాదాలను తయారు చేయించండి.

- **కింది వాక్యాలు చదివి సరియైన విరామ చిహ్నాలు పెట్టండి.**

ఉదా : బంతి గోడకు తగిలి, కింద పడింది.

1. అమ్మమ్మ బొమ్మలు కొన్నది
2. అభిషేక్ ఓడిపోయానని కోపంతో ఆడనన్నాడు
3. జానకి ఇంటి పని చేసి ఆడుకుంటుంది
4. పావురం పైకి ఎగిరింది






CMYK 32

CMYK black

## ల – ్ల




అల్లము

వల్లి
నల్లి
బల్లి
చెల్లి

నల్లేరు
మల్లెలు
పల్లీలు
అల్లరి

**తల్లి చెల్లికి మల్లెలు పెట్టింది.**

## వ – ్వ



గవ్వలు

చువ్వ
బువ్వ
అవ్వ
నవ్వు

దువ్వెన
మువ్వలు
నవ్వులు
కొవ్వూరు

**జిల్లేడు పువ్వు తెల్లగా ఉంటుంది.**

● అక్షరాలు సవరించి అర్థవంతమైన పదం రాయండి.

(1) లుల్లెమ = ______ (2) అరిల్ల = ______ (3) ల్లిచె = ______

(4) జిడుల్లే = ______ (5) సులువ్వు = ______ (6) దునవ్వె = ______

**విరామచిహ్నాలు**

అబ్బో ! ఎంత పెద్ద గాలిపటం.
అమ్మా! వస్తున్నా.
నీ పేరేమిటి ?
నిన్న ఎక్కడికి వెళ్ళావు ?

ఉపా : నల్లబల్లపై రాసిన వాక్యాలు చదవండి

విద్యా : అబ్బో! ఎంత పెద్ద గాలిపటం. అమ్మా! వస్తున్నా.

ఉపా : పైవాక్యమందలి '!' గుర్తును ఆశ్చర్యార్థకం అంటారు.
ఈ చిహ్నమును ఆశ్చర్యము, విచారము సంబోధనను తెలుపు సందర్భములందు వాడతారు.
ఇప్పుడు తరువాతి వాక్యాలు చదవండి. వాటి చివర ఏ చిహ్నం ఉందో చెప్పండి?

విద్యా : నీ పేరేమిటి? నిన్న ఎక్కడికి ఎళ్ళావు ? వీటి చివర కొత్త గుర్తు వుంది.

ఉపా : పై వాక్యము చివర ఉన్న గుర్తును 'ప్రశ్నార్థక చిహ్నము '?' అంటారు.

● కింది వాక్యాలు చదివి సరియైన విరామచిహ్నాలను పెట్టండి.

ఉదా : ఆహా! ఏమిటా రుచి. (?/!/.)


1. శభాష్ నీవు చక్కగా పాడావు (?/!/.)
2. మీది ఏ ఊరు (?/!/.)
3. అయ్యో ఆ పాపకు దెబ్బ తగిలింది (?/!/.)
4. నీవు ఎందుకు రాలేదు (?/!/.)





CMYK 33

## శ – ్శ




నిశ్శబ్దము

నిశ్శేషం
శునశ్శేపుడు

**నిశ్శబ్దముగా ఉండవలెను.**

## స – ్స




ధనుస్సు

| | |
|---|---|
| బస్సు | శిరస్సు |
| లెస్స | సరస్సు |
| తేజస్సు | తపస్సు |

**దేశభాషలందు తెలుగు లెస్స.**

## ళ – ్ళ



మొసళ్ళు

| | | |
|---|---|---|
| కళ్ళు | | పళ్ళెము |
| కాళ్ళు | గుఱ్ఱపు కళ్ళెము. | గొళ్ళెము |
| గోళ్ళు | వెండి పళ్ళెము. | కళ్ళెము |


**సరియైన అక్షరాలతో పదాన్ని పూరించండి. (స్సు, ళ్ళు, శ్శే, ళ్ళా, స్స, ళ్ళె)**


1. శున_____పుడు 2. తప_____ 3. లె_____

4. గో_____ 5. ప____ము 6. బ____రి


# 15. సంయుక్తాక్షరాలు


కృష్ణుడు


చంద్రుడు


యజ్ఞము



యేసుక్రీస్తు


పద్మము


నక్షత్రాలు


విద్యార్థులు


వ్యాఘ్రము


సూర్యుడు


సరస్వతి


వర్షము


నాట్యము

ఆరోగ్యమే మహా భాగ్యము.

ఐకమత్యమే మహాబలము.

# ఒత్తుల వర్గీకరణ

**గమనించండి : తెలుగు భాషలో ఒత్తులను మూడు విధాలుగా విభజించవచ్చు.**

## 1. తలకట్టు తీసివేస్తే ఒత్తులుగా మిగిలే అక్షరాలు.




| గ | ఘ | చ | ఛ | ఝ | ట | ఠ | డ | ఢ | థ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ్గ | ్ఘ | ్చ | ్ఛ | ఝ | ్ట | ్ఠ | ్డ | ్ఢ | ్థ |





| ద | ధ | ప | ఫ | బ | భ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ్ద | ్ధ | ్ప | ్ఫ | ్బ | ్భ | ్శ | ్ష | ్స | ్హ | ్ళ |




## 2. అదే రూపంలో ఒత్తులయ్యే అక్షరాలు.




| ఖ | జ | ఞ | ణ | ఱ |
|---|---|---|---|---|
| ్ఖ | ్జ | ్ఞ | ్ణ | ్ఱ |



## 3. రూపం పూర్తిగా మారి ఒత్తులయ్యే అక్షరాలు.




| క | త | న | మ | య | ర | ల | వ |
|---|---|---|---|---|---|---|---|
| ్క | ్త | ్న | ్మ | ్య | ్ర | ్ల | ్వ |

# 16. నీరు - మీరు (సంభాషణ)

**ఉపాధ్యాయిని** : ఇవాళ మనం ప్రకృతి వనరులలో పేర్కొనదగిన నీటిని గురించి చర్చించుకొందాం. మొదట నీరు మనకు ఎన్ని విధాలుగా ఉపయోగపడుతుందో చెప్పండి?

**మేరీ** : ఉదయం లేచిన దగ్గరనుంచి స్నానానికి, తాగడానికి, వంటకు, చెట్లను పెంచడానికి ఇలా అనేకరకాలుగా ఉపయోగపడుతుంది టీచర్.

**ఉపాధ్యాయిని** : చక్కగా చెప్పావు. మరి ఇంత విలువైన నీటిని మనం ఎలా పొదుపు చేసుకోవాలో ఒక్కొక్కరుగా చెప్పండి.



**రహీం** : కొళాయిలు కారుతుంటే వెంటనే కట్టేయాలి. ఆగకుండా బొట్టు బొట్టుగా కారుతుంటే దాని కింద పాత్రను పెట్టి నీరు వృథాగా పోకుండా చూడాలి. కుళాయిని మరమ్మత్తు చేయించాలి.

**ఉపాధ్యాయిని** : శభాష్! బాగా చెప్పావు.

**డేవిడ్** : టీచర్! వానాకాలంలో మేము వాననీటిని గంగాళాలలో, బాల్చీలలో పట్టి వాటిని బట్టలుతకడానికి, ఇల్లు కడగడానికి ఉపయోగిస్తాం.

**జలజ** : టీచర్! మా కాలనీలో వర్షపు నీటిని గొట్టాల ద్వారా ఇంకుడు గుంటలోనికి పంపుతారు. దీనినే రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ అని అంటారట.

**అవని** : టీచర్! రోజూ నేను ఇంటికి వెళ్ళగానే నా నీళ్ళ సీసాలో మిగిలిన నీటిని చెట్లకు పోస్తాను.

**ఉపాధ్యాయిని** : అలాగా! మంచిది. నీటి పొదుపు గురించి చాలా విషయాలు ఎంతో బాగా చెప్పారు. కానీ కేవలం తెలుసుకోవడం మాత్రమే కాదు. నీటిని మనందరం పాటించాలి. ఇతరులుకూడా పాటించేలా ప్రోత్సహించాలి.

**''ప్రతీ నీటి బిందువు నీ ఆత్మబంధువు''**

ఉ.సూ: ప్రకృతి వనరుల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ వంటి విషయాలపై చర్చ జరిపించి, విద్యార్థులను బాధ్యత గల **''హరిత సైనికులు''**గా తీర్చిదిద్దాలి.

CMYK black

# 17. రుచుల గేయం



చిమడకే చిమడకే ఓ చింతకాయ
నీవెంత చిమడినా నీ పులుపు పోదు




కరగకే కరగకే ఓ ఉప్పు గల్లు
నీవెంత కరిగినా నీ ఉప్పు పోదు



వేగకే వేగకే ఓ కాకరకాయ
నీవెంత వేగినా నీ చేదు పోదు



ఉడకకే ఉడకకే ఓ మిరపకాయ
నీ వెంత ఉడికినా నీ ఘాటు పోదు.



నమలనే నమలనే ఓ వక్క పలుకా
నే నెంత నమిలినా నీ వగరు పోదు




మరగనీ మరగనీ నే బెల్లం ముక్కను
నే నెంత మరిగినా నా తీపి నాదే.





CMYK 38


## జతపరచండి :












వగరు

చేదు

తీపి

ఉప్పన

కారం

పులుపు

- ఉగాది పచ్చడి ఎలా చేస్తారు? అందులో ఏమేమి రుచులు ఉంటాయి? అలా ఎందుకు చేస్తారు? మీ పెద్దలను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.

**నామవాచకము, సర్వనామము:**

గౌరి, ముంబాయి, పుస్తకం
అతడు, ఆమె, అవి, మనము

**ఉపా** : నల్లబల్లపై మొదటి వరుసలోని పదాలను చదవండి. అవి దేన్ని తెలియచేస్తున్నాయో చెప్పండి.

**విద్యా** : గౌరి, ముంబాయి, పుస్తకం ఇవి పేర్లను తెలియ చేస్తున్నవి.

**ఉపా** : పేర్లను తెలియచేయు పదాలను 'నామవాచకములు' అందురు. ఇప్పుడు రెండవ వరుసలోని పదాలను చదవండి, గమనించండి

**విద్య** : అతడు, ఆమె, అవి, మనము.

**ఉపా** : ఇవి నామవాచకమునకు బదులుగా వాడబడ్డాయి. ఇట్టి వాటిని అనగా నామవాచకములకు బదులుగా వాడబడే పదాలను 'సర్వనామములు' అంటారు.

- **కింది వాక్యాలలో నామవాచకాలు, సర్వనామాలు గుర్తించండి.**
  1. మేమంతా చంద్రపూరు వెళ్ళాము.
  2. లక్ష్మి తమ్ముని పేరు భరత్.
  3. నేను ఏనుగును చూచాను.
  4. నిన్న బీరువా కొన్నాము.
  5. గాంధీ తాత మన జాతి పిత.



# 18. నేనెవరు?



నేను పాఠాలు చెప్తాను.

ఉపాధ్యాయుడు

నేను ఉత్తరాలు ఇస్తాను.

తపాలా బంట్రోతు





నేను బట్టలు కుడతాను.

దర్జీ

నేను పరీక్ష చేసి మందులు ఇస్తాను.





నేను కుండలు చేస్తాను.

నేను వెండి, బంగారం నగలు చేస్తాను.













నేను కొయ్యసామాగ్రి చేస్తాను.

నేను బడికి వెళ్తాను.



# 19. ఐకమత్యమే మహాబలం

ఒకనాడు  లో  పావురాలను పట్టాలని నేలపై గింజలు చల్లి  పరిచాడు.  లో ఎగురుతున్న  నేలపై వున్న  ను చూసాయి. వాటిపై వాలాయి.  లో చిక్కు కున్నాయి. ఒక  ఇక్కడ దగ్గరలో నామిత్రుడు  రాజు ఉన్నాడు. అతడు  కొరికి మనలను విడిపిస్తాడు అన్నది. అన్ని  కలిసి  తో సహా  లోనికి ఎగిరాయి.  వద్దకు వెళ్ళాయి. అతడు, అతని అనుచరులతో కలిసి  ను కొరికి  అన్నింటిని విడిపించాడు.

- **కథను చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. పావురాలు వలలో ఎలా చిక్కుకున్నాయి?
2. పావురం మిత్రులతో ఏం చెప్పింది?
3. పావురాలన్నీ కలిసి ఏం చేశాయి?
4. పావురాలకు ఎవరు, ఎలా సహాయం చేశారు?
5. నీ వెప్పుడైనా సహాయం చేశావా? ఏం చేశావు? నాలుగు వాక్యాల్లో చెప్పు.

- **కింది వాక్యాలలో సర్వనామమును గుర్తించండి.**

1. అవి పుల్లటి పండ్లు.
2. నీవు, నేను కలిసి వెళ్దాము.
3. ఇవి ఇక్కడే ఉంచాలా?
4. ఆమె ఈ రోజు వస్తుంది.
5. మనమంతా భరతమాత బిడ్డలం
6. అతడు వల కొరికి మనల్ని విడిపిస్తాడు.

# ౨౦. సుమతీ !





ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక జేయువాడె నేర్పరి సుమతీ!


తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష, దయ చుట్టంబౌ,
తన సంతోషమె స్వర్గము,
తన దు:ఖమె నరకమండ్రు తథ్యము సుమతీ!

వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగ పడక వివరింప దగున్
కనికల్ల నిజము దెలిసిన
మనుజుడె పో నీతిపరుడు మహిలో సుమతీ!




ఉ.సూ: విద్యార్థులు పద్యాలలోని నీతిని తమ నిత్యజీవితాలలో ఉపయోగించుకునేలా ప్రోత్సహించండి.


## గడినుడి పూరించండి.


























## కింది గడినుడి లోని తప్పులను సవరించండి.




Last e.p.



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.
तेलुगु सरल भारती इयत्ता ५ वी
₹ 25.00